www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

తెలంగాణను హాలీవుడ్ స్థాయి

## ఫిల్మ్‌హబ్‌గా అభివృద్ధి చేస్తున్నాం



**హైదరాబాద్, సిద్దిపేట పవర్ :**

తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో మహారాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి ఆశీష్ శెలార్ భేటీ అయ్యారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, ప్రభుత్వ పాలసీలపై మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ఫిల్మ్‌సిటీని సందర్శించాలని కోమటిరెడ్డిని శెలార్ ఆహ్వానించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. రామోజీ ఫిల్మ్‌సిటీలో బాలీవుడ్, హాలీవుడ్ స్థాయి సినిమాలు నిర్మిస్తున్నామన్నారు. సినీ నిర్మాణాలకు వేదికలుగా పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. తెలంగాణను హాలీవుడ్‌స్థాయి ఫిల్మ్‌హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

సంపుటి: 01 | సంచిక: 189 | హైదరాబాద్ | శనివారం | 01-11-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

## మొంథా తుపాను కారణంగా 16 జిల్లాలు అతలాకుతలం

పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు ఇవ్వండి

ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకోం

వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం

ఎకరా పంట నష్టానికి రూ.10 వేలు, ఇల్లు మునిగితే రూ.15 వేలు పరిహారం అందిస్తాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే



**హైదరాబాద్, సిద్దిపేట పవర్ :**

భారీ వర్షాల వల్ల 16 జిల్లాల్లో జరిగిన నష్టంపై జిల్లాల వారిగా సమగ్రమైన నివేదికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. భారీ వర్షాలు, వరదల వల్ల 12 జిల్లాల్లో తీవ్రంగా నష్టం వాటిల్లిందని, పంట నష్టానికి పరిహారం చెల్లించాల్సి ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వారం రోజుల్లో సమగ్రమైన నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం తదితర ప్రాంతాల మీదుగా ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. అనంతరం హనుమకొండ చేరుకుని జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ..మిగతా 3లో

### నిర్లక్ష్యం వహిస్తే అంతే సంగతి..!

వరంగల్ చెరువుల కబ్జాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

శాఖల సమన్వయ లోపంపై సీఎం ఆవేదన

ఇళ్లను కోల్పోయిన వారికి తక్షణ సహాయం

స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయాలన్న ఆదేశాలు

03

### మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం



క్రికెట్ మైదానం నుంచి కేబినెట్ వరకూ ప్రయాణం

హాజరైన ముఖ్యమంత్రి, మంత్రులు

కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ బీజేపీ ఆరోపణ

ఎన్నికల సంఘానికి ఫిర్యాదు .. కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలన

03

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి

## మాగంటి సునీతపై కేసు



పార్టీ గుర్తుతో ఓటర్ స్లిప్పులు పంచుతున్నారని ఆరోపణ

రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి

ఆర్వో ఆదేశాలతో కేసు నమోదు చేసిన బోరబండ పోలీసులు

## ఈ ఎన్నిక కారు వర్సెస్ బుల్డోజర్



ఏం కావాలో ప్రజలు తేల్చుకోవాలి

కాంగ్రెస్ కు ఓటు వేస్తే హామీలు ఇక అమలు చేయరు

హైడ్రా కూల్చివేతలు కొనసాగుతూనే ఉంటాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, సిద్దిపేట పవర్ :**

ప్రస్తుతం జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఎన్నికలు కారు వర్సెస్ బుల్డోజర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అప్పుడు వారు హామీలు అమలు చేయరని పేర్కొన్నారు. హైడ్రా కూల్చివేతలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. ప్రజలు ఆలోచించి ఒక నిర్ణయం ..మిగతా 3లో

## హైదరాబాద్ కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు

పీఎం ఈడ్రైవ్ కింద కేంద్రం కేటాయింపు

వచ్చే ఏడాది మార్చినాటికి మరో 275 బస్సులు

మంత్రి పొన్నం ప్రభాకర్

ఎలక్ట్రిక్ బస్సుల కంపెనీల ప్రతినిధులతో సమావేశం






**హైదరాబాద్, సిద్దిపేట పవర్**

దేశ వ్యాప్తంగా పీఎం ఈడ్రైవ్ కింద 9నగరాల్లో 15 వేల ఎలక్ట్రిక్ బస్సులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని, అందులో తెలంగాణ లోని హైదరాబాద్ నగరానికి 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు చేసిందని ..మిగతా 2లో

## రైతులపై మొసలి కన్నీళ్లు ఆపాలి

కేవలం పంట మాత్రమే పోలేదు పంట పొలాలు కోతకు గురయ్యాయి..

నోటికి కాడికి వచ్చె బుక్క నీటిపాలు అయ్యింది.

వరంగల్ భద్రకాళి చెరువు చుట్టూ తీవ్ర నష్టం జరిగింది.



02

## కిషన్‌రెడ్డి.. నీకెందుకు అంత అక్కసు..



అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే బీజేపీకి అక్కసు ఎందుకని మండిపాటు

ఆయనపై ఏం కేసులు ఉన్నాయో సమాధానం చెప్పాలని నిలదీత

భారత జట్టు సారథిగా ఎన్నో విజయాలు సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్

02

## మావోయిస్టులను నిర్మూలించడం అసాధ్యం

మావోయిస్టు పార్టీలో నమ్మకద్రోహులు ఉన్నారన్న చంద్రన్న


బసవరాజు ఎన్‌కౌంటర్‌పై కోవర్ట్ ఆపరేషన్ అనుమానం

అనారోగ్య కారణాలతోనే అజ్ఞాతం వీడినట్లు వెల్లడి

45 ఏళ్ల తర్వాత డీజీపీ ఎదుట లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు

ఆపరేషన్ కగార్‌తో పార్టీని పూర్తిగా తుడముట్టించడం సాధ్యం కాదని వ్యాఖ్య

**హైదరాబాద్, సిద్దిపేట పవర్**



మావోయిస్టు పార్టీలో కొందరు నమ్మకద్రోహులు ఉన్నారని, బసవరాజు ఎన్‌కౌంటర్ వెనుక కోవర్ట్ ఆపరేషన్ జరిగిందని మాజీ మావోయిస్టు, కేంద్ర కమిటీ సభ్యుడు పల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. 45 ఏళ్లుగా అజ్ఞాతంలో కొనసాగిన ఆయన, ఇటీవల తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన చేసిన ..మిగతా 2లో

### మావోయిస్టుల ఫండింగ్ గుట్టురట్టు..

ఆపరేషన్ కగార్‌తో లొంగుబాట పడుతున్న మావోయిస్టులు

వందల కోట్ల పార్టీ ఫండ్‌ను బంగారంగా మార్చినట్లు అనుమానం

మావోయిస్టుల వద్ద రూ.400 కోట్లు, 400 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా

డొల్ల కంపెనీలు, బినామీ ఖాతాలతో నిధుల మళ్లింపు గుట్టురట్టు

లొంగిపోయిన మావోల ద్వారా డబ్బు ఆచూకీపై నిఘా వర్గాల ఆరా

ప్రాణభయంతోనే లొంగుబాటు.. ఆర్థిక ఇబ్బందులతో కాదంటున్న పోలీసులు

03




### నియోజకవర్గంలో లేని జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ పేరుతో ఉన్నా ఆ ప్రాంతం నియోజకవర్గంలో లేదు

నియోజకవర్గంలో అధికంగా బస్తీలు, మధ్యతరగతి ప్రజలు

ఏడు డివిజన్లలో సామాన్యులే అధిక సంఖ్యలో నివాసం

ప్రభుత్వ కార్యాలయాల కొరతతో స్థానికుల ఇబ్బందులు

02

### ప్రచారంలో కూలీలు, విద్యార్థులు.. రోజుకు ఎంతంటే..!

జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో ఖాళీగా మారిన కార్మిక అడ్డాలు

ప్రచారానికి వెళ్తే కూలీలకు రోజుకు రూ.400 నుంచి రూ.600 వరకు చెల్లింపు

డబ్బుతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తున్న పార్టీలు

ఓటర్ల సర్వే కోసం విద్యార్థులకు రోజుకు రూ.1000 ఆఫర్

జన సమీకరణ కోసం పార్టీలు భారీగా ఖర్చు చేస్తున్న వైనం

02

# నియోజకవర్గంలో లేని జూబ్లీహిల్స్

- జూబ్లీహిల్స్ పేరుతో ఉన్నా ఆ ప్రాంతం నియోజకవర్గంలో లేదు
- నియోజకవర్గంలో అధికంగా బస్తీలు, మధ్యతరగతి ప్రజలు
- ఏడు డివిజన్లలో సామాన్యులే అధిక సంఖ్యలో నివాసం
- ప్రభుత్వ కార్యాలయాల కొరతతో స్థానికుల ఇబ్బందులు

హైదరాబాద్, సిద్దిపేట పవర్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగనుండటంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. అయితే, జూబ్లీహిల్స్ అనగానే అందరికీ గుర్తొచ్చే సినీ, రాజకీయ ప్రముఖులు, సంపన్నులు నివసించే ప్రాంతానికి ఈ ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదన్నది ఆశ్చర్యపరిచే నిజం. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో అసలు జూబ్లీహిల్స్ ప్రాంతమే లేదు. వాస్తవానికి ఈ నియోజకవర్గం పరిధిలో షేక్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ, సోమాజిగూడ అనే ఏడు డివిజన్లలోని ప్రాంతాలు మాత్రమే ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో నివసించే ప్రముఖుల్లో చాలా మంది ఓట్లు ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉన్నాయి. దీంతో పేరులో ఉన్నంత వైభవం ఈ నియోజకవర్గంలో కనిపించదు. ఇక్కడ వీఐపీలు ఎవరూ లేరు. ఉన్నవారంతా సాధారణ, మధ్యతరగతి ప్రజలే. దాదాపు 4 లక్షల మంది ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో బస్తీలే అధికంగా ఉన్నాయి. విద్యావంతులు ఉన్నప్పటికీ వారంతా సామాన్య జీవితం గడిపేవారే. ఇక మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఉపఎన్నిక బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు కొందరు స్వతంత్రులు మాత్రమే ఇక్కడ స్థానిక ఓటర్లుగా ఉన్నారు. ఒకరకంగా వారే ఈ నియోజకవర్గంలో ప్రముఖులుగా చెప్పుకోవచ్చు. పరిపాలనా సౌలభ్యం విషయంలో కూడా ఈ నియోజకవర్గం వెనుకబడే ఉంది. ఇటీవల మధురానగర్, బోరబండ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసినప్పటికీ, నియోజకవర్గంలోని చాలా ప్రాంతాలు పంజాగుట్ట, బంజారాహిల్స్, సనత్‌నగర్, ఫిలింనగర్ వంటి ఇతర నియోజకవర్గాల పరిధిలోని పోలీస్ స్టేషన్లపై ఆధారపడి ఉన్నాయి. రెవెన్యూ సేవల కోసం కూడా ఖైరతాబాద్, షేక్‌పేట, అమీర్‌పేట మండల కార్యాలయాలకు వెళ్లాల్సిందే. పేరులో జూబ్లీహిల్స్ ఉన్నప్పటికీ, ఈ నియోజకవర్గం వాస్తవ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉండి, సామాన్యుల సమస్యలే ఇక్కడ ప్రధాన ఎన్నికల అంశాలుగా ఉన్నాయి.




## ఈ ఎన్నిక కారు వర్సెస్ బుల్డోజర్

మొదటిపేజీ తరువాయి



తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వర్తింపజేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఎంఐఎం నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడిన సందర్భంలో ఆయన కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. "ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు, యువతకు ఉపాధి, రైతులకు మద్దతు ధరల సమస్యలు వంటి పెద్దవాటిని హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిలో ఎక్కువ భాగం అమలు కాలేదని ప్రజలతో మోసం చేయడం జరిగిందని స్పష్టంగా చెప్పాలి" అని ఆయన అన్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై వ్యాఖ్యలు చేస్తూ కేటీఆర్ చెప్పారు "ఈ ఎన్నికల్లో గెలిచేది మాగంటి సునీతే. ఆమెకు ప్రజల మద్దతు బలంగా ఉంది. ఇది కారు చిహ్నం మరియు బుల్డోజర్ మధ్య జరిగే పోరాటంలా ఉంది." ఆయన మరికొంత వదిలి, "మాగంటి సునీత ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగల నేత. ఆమెకు పరస్పర సంబంధాల ద్వారా, ప్రజా అనుబంధాల ద్వారా మద్దతు ఉంది" అన్నారు. కాటూరుగా ఆయన పేర్కొన్నారు, "ప్రభుత్వానికి వచ్చి తర్వాత రౌడీయిజం, గూండాయిజం పెరిగిపోయాయి. ప్రజలు ప్రశాంతంగా వ్యాపారం చేయలేకపోవడం, చిన్న వాణిజ్యం ప్రవేశానికి అవరోధాల ఏర్పడటం వంటి అంశాలు పెరిగాయి. ఈ సర్కారు ఎవరినీ వ్యాపారాలు చేసుకోనివ్వడం లేదని ఆరోపించవచ్చు." కేటీఆర్ ఆ రోజు బీఆర్ఎస్‌లో చేరిన ఎంఐఎం నాయకులతో మాట్లాడి వారిని అభినందించారు మరియు కూడికగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీతకు అప్పగించే మద్దతు గురించి మాట చెప్పారు.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి
# మాగంటి సునీతపై కేసు



- జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు
- పార్టీ గుర్తుతో ఓటర్ స్లిప్పులు పంచుతున్నారని ఆరోపణ
- రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి
- ఆర్వో ఆదేశాలతో కేసు నమోదు చేసిన బోరబండ పోలీసులు

హైదరాబాద్, సిద్దిపేట పవర్

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణలపై బోరబండ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. పార్టీ గుర్తుతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుతో ఉన్న ఓటర్ స్లిప్పులను ప్రజలకు పంచుతున్నారని కాంగ్రెస్ మీడియా, కమ్యూనికేషన్ ఛైర్మన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇది ఎన్నికల నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నేరుగా రిటర్నింగ్ అధికారికి (ఆర్వో) లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి చేసిన ఫిర్యాదును స్వీకరించిన రిటర్నింగ్ అధికారి, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఆర్వో ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన బోరబండ పోలీసులు, మాగంటి సునీతపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## మావోయిస్టులను నిర్మూలించడం అసాధ్యం

మొదటిపేజీ తరువాయి



వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టు పార్టీకి నష్టం వాటిల్లినప్పటికీ, పార్టీని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మావోయిస్టులను లేకుండా చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన ఆచరణ సాధ్యం కాదని పేర్కొన్నారు. తాను ఆయుధాలు తీసుకుని మూకుమ్మడిగా లొంగిపోవడాన్ని సమర్థించనని, కేవలం తన అనారోగ్య కారణాలతోనే అజ్ఞాతం వీడానని చంద్రన్న స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడుకాపూర్‌కు చెందిన చంద్రన్న, 1979లో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ)తో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1980లో కిషన్‌జీ అనుచరుడిగా దండకారణ్యంలోకి ప్రవేశించి, 1981లో పీపుల్స్‌వార్‌లో చేరారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2024 నాటికి కేంద్ర కమిటీ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర కమిటీకి మార్గదర్శకత్వం వహించారు. అయితే, దీర్ఘకాలిక మోకాళ్ల వ్యాధితో ఆరోగ్యం క్షీణించడం, భద్రతా దళాల నిరంతర ఒత్తిడి, పార్టీ నాయకత్వంతో ఏర్పడిన సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాల కారణంగా ఆయన లొంగిపోయినట్లు డీజీపీ శివధర్ రెడ్డి ఇటీవల వెల్లడించారు. సుదీర్ఘకాలం పార్టీలో కీలక పాత్ర పోషించిన చంద్రన్న చేసిన ఆరోపణలు తాజాగా కలకలం రేపుతున్నాయి.

## హైదరాబాద్ కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు

మొదటిపేజీ తరువాయి

మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో కాలుష్య రహిత రవాణా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందని వెల్లడించారు. ఎలక్ట్రిక్ బస్సుల ఆపరేషన్స్ లో ఎదురయ్యే సవాళ్లు ,మౌలిక సదుపాయాలపై శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా నిలబెట్టడానికి డీజిల్ బస్సుల స్థానంలో పర్యావరణ హితమైన దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. కేంద్రం సబ్సిడీ కింద ఒక్కో బస్సుకు రూ.35లక్షలు కేటాయిస్తుందని తెలిపారు. ఈబస్సులకు కేంద్రం నవంబర్ 6న టెండర్లు పిలిచిందని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు 2వీలర్స్ 3వీలర్స్ , 4వీలర్స్, బస్సులు, ట్రక్కులు,ట్రాక్టర్లకు పన్ను ప్రయోజనాలను కల్పిస్తూ ఈవీ పాలసీని తీసుకొచ్చిందన్నారు. 2019 మార్చిలో 40 యూనిట్లతో దేశంలోనే ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని వెల్లడించారు. 2023 సేకరణ ప్రణాళిక కింద 1010 అదనపు ఎలక్ట్రిక్ బస్సులను (510 ఇంటర్‌సిటీ, 500 సిటీ బస్సులు) చేర్చాలని ఆర్టీసీ ప్రణాళిక సిద్ధం చేయడంతో పాటు ఇప్పటికే లెటర్స్ ఆఫ్ అవార్డును జారీ చేసిందన్నారు. ప్రస్తుతం 775 ఎలక్ట్రిక్ బస్సులు (510 ఇంటర్‌సిటీ, 265 సిటీ బస్సులు) నడుస్తున్నాయని, మిగిలిన 275 మార్చి 2026 నాటికి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి , ఆర్టీసీ అధికారులు ,ఎలక్ట్రిక్ బస్సుల తయారీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రచారంలో కూలీలు, విద్యార్థులు..
# రోజుకు ఎంతంటే..!

- జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో ఖాళీగా మారిన కార్మిక అడ్డాలు
- ప్రచారానికి వెళ్తే కూలీలకు రోజుకు రూ.400 నుంచి రూ.600 వరకు చెల్లింపు
- డబ్బుతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తున్న పార్టీలు
- ఓటర్ల సర్వే కోసం విద్యార్థులకు రోజుకు రూ.1000 ఆఫర్
- ప్రచార కార్యక్రమాల్లో జూనియర్ ఆర్టిస్టులు
- జన సమీకరణ కోసం పార్టీలు భారీగా ఖర్చు చేస్తున్న వైనం

హైదరాబాద్, సిద్దిపేట పవర్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నికల ప్రచార హోరు దినసరి కూలీలకు కాసుల వర్షం కురిపిస్తోంది. దీంతో ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే కార్మికులతో కిటకిటలాడే కృష్ణానగర్, రహ్మత్‌నగర్, బోరబండ, శ్రీనగర్ కాలనీ వంటి ప్రాంతాల్లోని కూలీ అడ్డాలు ఇప్పుడు వెలవెలబోతున్నాయి. పని కోసం ఎదురుచూసే బదులు, వారంతా రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉపాధి పొందుతున్నారు. నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో ప్రధాన రాజకీయ పార్టీలు రోజుకు పదికి పైగా ప్రాంతాల్లో ఏకకాలంలో ప్రచారం నిర్వహిస్తున్నాయి. అభ్యర్థులు, ముఖ్య నేతల వెంట కనీసం 100 మంది జనం ఉండేలా పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. ఈ జనసమీకరణలో పార్టీ కార్యకర్తలతో పాటు అత్యధిక సంఖ్యలో దినసరి కూలీలనే వినియోగిస్తున్నారు. పార్టీ జెండాలు మోయడం, పోస్టర్లు అంటించడం వంటి పనులకు వీరిని నియమించుకుంటున్నారు.

**భోజనంతో పాటు ఆకర్షణీయమైన కూలీ**

రెండు పూటలా ప్రచారంలో పాల్గొన్న కూలీలకు పార్టీలు రోజుకు రూ.400నుంచి రూ.600వరకు చెల్లిస్తున్నాయి.మధ్యాహ్నం భోజనం సదుపాయం అదనం. ఒక పార్టీ అభ్యర్థి అయితే రోజుకు రూ.800వరకు ఇస్తున్నట్లు సమాచారం.దీంతో స్థానిక కూలీలే కాకుండా, ఇందిరానగర్‌లోని జూనియర్ ఆర్టిస్టులు సైతం షూటింగ్‌లు లేనప్పుడు ప్రచారానికి వస్తున్నారు.డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా కూలీలను ప్రచారానికి తరలిస్తున్నారు.

**ఓటర్ల సర్వేకు విద్యార్థుల వినియోగం**

కేవలం కూలీలే కాదు, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు కూడా ఈ ఎన్నికల వల్ల గిరాకీ పెరిగింది. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలను విద్యార్థులకు అప్పగించి, ఇంటింటి సర్వే చేయిస్తున్నారు. ఓటర్లు నిర్దేశిత చిరునామాలో ఉన్నారా? లేదా? అని నిర్ధారించుకుని, వారి ఫోన్ నంబర్లను సేకరించడమే వీరి పని. ఈ పనికి గాను విద్యార్థులకు రోజుకు ఏకంగా రూ.1000 వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు సేకరించిన డేటా ఆధారంగా పార్టీలు ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్ సందేశాలు పంపడంతో పాటు, టెలీ కాలర్లతో ఓటర్ల నాడిని తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.

## కిషన్‌రెడ్డి.. నీకెందుకు అంత అక్కసు..

- అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే బీజేపీకి అక్కసు ఎందుకని మండిపాటు
- ఆయనపై ఏం కేసులు ఉన్నాయో సమాధానం చెప్పాలని నిలదీత
- భారత జట్టు సారథిగా ఎన్నో విజయాలు సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, సిద్దిపేట పవర్

కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత కిషన్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. అజారుద్దీన్‌కి మంత్రి పదవి ఇస్తే బీజేపీ నేతలకు అంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఆయనపై ఏం కేసులు ఉన్నాయో సమాధానం చెప్పాలని ఆయన కిషన్ రెడ్డిని నిలదీశారు. భారత జట్టు సారథిగా ఆయన ఎన్నో విజయాలను అందించారని అన్నారు. ఎంపీగా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. అలాంటి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడాన్ని బీజేపీ నేతలు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మంత్రి పదవి ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని మూడు నెలల క్రితం తీసుకున్న నిర్ణయమని తెలిపారు. కాగా, తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు.



# రైతులపై మొసలి కన్నీళ్లు ఆపాలి

వరంగల్, సిద్దిపేట పవర్

రైతులు కేవలం పంట మాత్రమే పోలేదు పంట పొలాలు కోతకు గురయ్యాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికి కాడికి వచ్చె బుక్క నీటిపాలు అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం మొసలి కన్నీలు పక్కనపెట్టి రైతులకు సాయాన్ని ప్రకటించాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. వరంగల్ హన్మకొండలలో తుఫాను, వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను, పంట పొలాలను శుక్రవారం ఈటల రాజేందర్ పరిశీలించారు. సమ్మయ్య నగర్, అంటరోడ్, పోతన కాలని సహా పలు కాలనీల్లో నీట మునిగిన ఇళ్ళను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. గోపాల్ నగర్ చెరువు గేట్లు ఎత్తకపోవడం వల్ల కట్ట తెగి నీళ్లన్నీ ఇళ్ళలోకి వచ్చాయని అధికారుల నిర్లక్ష్యం వలనే ఇది జరిగిందని బాధితులు ఈటల రాజేందర్ కు వివరించారు. ఇళ్ళు పూర్తిగా మునిగిపోయి బియ్యం, వంట సామాగ్రి, బట్టలు, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా పాడయ్యాయని బాధితులు వాపోయారు. అధికారులు కనీసం అప్రమత్తం కూడా చేయలేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోతకు గురైన రోడ్లను, మునిగిన ఇళ్ళను బీజేపీ నాయకులు బసవ లక్ష్మి నారాయణ, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఈటల మీడియాతో మాట్లాడుతూ తుఫాను తెలంగాణను తాకుతుంది, భయానక వర్షాలు కురిసే అవకాశం ఉందని పది రోజులుగా వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుంది. ప్రభుత్వం రెడ్ ఎలర్ట్ ప్రకటించి ఇంట్లో కూర్చున్నారు తప్ప ఎలాంటి ఏర్పాట్లు చేయకుండా వాళ్ళ మానాన వాళ్ళను వదిలిపెట్టారు. గత వర్షానికే చెరువులు కుంటలు పూర్తిగా నిండి ఉన్నాయి. చుక్క నీరు కూడా భూమిలో ఇంకే పరిస్థితి లేదు. వరద ఉధృతికి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకపోవడం వల్ల అపార నష్టం జరిగిందని ఈటల ఆరోపించారు. నిన్న పడ్డ వర్షానికి కట్టు బట్టలు తప్ప ఇక్కడి ప్రజలకు ఏం మిగలలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఇంటికి వెళ్ళినా ఆవేదన, ఆందోళన దుఃఖం కనబడుతుందని ఈటల అన్నారు. వరదలో ఇరుక్కుని ప్రజలు ఇబ్బంది పడుతుంటే కనీసం అన్నం పెట్టే దిక్కు కూడా లేదని బాధితులు వాపోతున్నారన్నారు. ఇంత నిచేష్టమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారనీ ఈటల పేర్కొన్నారు. ఈ రోజు సీఎం వస్తున్నట్టు తెలిసింది.. సీఎం గారు ప్రతి ఇంటికి అధికారులను పంపి నష్టం అంచనా వేసి నష్టపరిహారం వెంటనే అందించండి. వరద రాకుండా శాశ్వత పరిష్కారం అందించాలి.. జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం



అయ్యిందని ఆరోపించారు. గోపాల్ పూర్ చెరువు గేట్లు ఎత్తకుండా చేసి ప్రమాదానికి కారకులు అయిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంట్లో మనిషి చనిపోతే ఎలాంటి విషాదం ఉంటుందో అలాంటి విషాదం ఇప్పుడు రైతుల ఇందులో ఉంది. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆర్థిక సాయం అందించాలని బీజేపీ తరఫున డిమాండ్ చేస్తున్న అన్నారు.


WWW.SIDDIPETPOWER.COM



# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

**మొదటిపేజీ తరువాయి**

క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.

అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బాధిత కుటుంబాలను ఆదుకునే విషయంలో స్పష్టమైన సూచనలు ఇచ్చారు. "వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం జరిగింది. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున పరిహారం అందించాలని అనుకుంటున్నాం. క్షేత్రస్థాయిల్లో పంట నష్టం వివరాలను నమోదు చేస్తూ నివేదికలివ్వాలి. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులు జారీ చేసింది. విధానపరమైన లోటుపాట్లు లేకుండా వెంటనే వివరాలను నమోదు చేయాలి. ఎన్ఆర్ఈజీఎస్‌లో భాగంగా పొలాల్లో ఇసుక మేట తొలగించాలి. దానికి అంచనాలు రూపొందించండి. వరదల వల్ల నష్టపోయిన వారికి ఎంత చేసినా వారి నష్టం పూడ్చలేనిది. ఇండ్లు నష్టపోయిన వారికి రూ.15 వేల చొప్పున పరిహారం అందించాలి. అత్యంత నిరుపేదలు ఉంటే వారి అర్హత మేరకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి. వరదల వల్ల నిరాశ్రయులైన వారి జాబితాలను తయారు చేయండి. భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు అన్ని చోట్లా దాదాపుగా ఇదే రకంగా నష్టం వాటిల్లింది. క్షేత్రస్థాయిలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం, పశు నష్టంతో పాటు ఇండ్లు, రోడ్లు, కల్వర్టుల వంటి మౌలిక సదుపాయాలు దెబ్బతిన్న ప్రాంతాలకు సంబంధించి సమగ్రమైన నివేదికలు తయారు చేయాలి. ప్రజాప్రతినిధులు సైతం కిందిస్థాయిలో జరిగిన నష్టంపై కలెక్టర్లకు నివేదికలు సమర్పించాలి.

నష్టం అంచనాలను తయారు చేయడంలో విపత్తు నిర్వహణ విభాగం ఒక ఫార్మేట్‌ను తయారు చేసి అన్ని జిల్లాల నుంచి నివేదికలు తెప్పించాలి. ఇలాంటి విపత్తు సమయాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే సహాయంతో పాటు కేంద్రం నుంచి కూడా నిధులను రాబట్టుకోవలసిన అవసరం ఉంది. ఇందులో ఏమాత్రం అలసత్వం వద్దు. ఇలాంటి సమయాల్లో కేవలం తాత్కాలిక పరిష్కారం వైపు కాకుండా శాశ్వత పరిష్కారాలకు కృషి చేయాలి. వరదల విషయంలో అడ్డంకులను తొలగించకపోవడం కూడా నష్టం ఎక్కువగా జరగడానికి ఆస్కారమించింది. నీటి వనరుల ఇన్‌ఫ్లోస్, అవుట్‌ఫ్లోస్ విషయాల్లో నీటి పారుదల శాఖ అంచనాలను పరిగణలోకి తీసుకోవాలి. లేదంటే వర్షాలొచ్చినప్పుడు మళ్లీ ఇదే సమస్యలు వస్తాయి. అలాంటివి రానివ్వకండి.

శాఖల మధ్య సమన్వయం ఉండాలి. ముఖ్యంగా రోడ్లు భవనాలు, నీటి పారుదల, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల మధ్యన సమన్వయం ఉండాలి. ఏ విభాగం తర్వాత ఏ విభాగం పనులు పూర్తి చేయాలన్న సమన్వయం ఉండాలి. నాలాలను కబ్జా చేసి అడ్డంకులు సృష్టించే వారి విషయంలో ఎవరినీ వదలొద్దు. కఠినంగా వ్యవహరించాలి. పది మంది కబ్జాలకు పాల్పడితే పది వేల మందికి నష్టం జరుగుతోంది. ఉమ్మడి వరంగల్ కోర్ అర్బన్ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల విషయంలో ఇంచార్జ్ మంత్రి గారు మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయ పరిచి సమగ్రమైన ప్రణాళిక తయారు చేయాలి. కొన్ని చోట్ల స్మార్ట్ సిటీ పనులను వదిలేశారు. పనులను వదిలేయడానికి వీలులేదు. మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి నివేదికలివ్వండి.

క్లౌడ్ బరస్ట్ ఇక అయిపోయిందన్న నిర్లక్ష్యం వద్దు. గత ఏడాది కూడా ఇలాంటి వర్షాలొచ్చాయి. వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాల్సిందే. భారీ వర్షాల వల్ల జరిగిన నష్టం, తీసుకోవలసిన చర్యలపై వారం రోజుల్లోగా కలెక్టర్లు నివేదికలు అందించాలి. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే. నివేదికలను బట్టి వారం రోజుల్లో అన్ని జిల్లాల కలెక్టర్లు నివేదికలు అందించాలి. నివేదికలు అందిన తర్వాత రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి అవసమైన చర్యలు తీసుకుంటాం. వరద సహాయక కార్యక్రమాల కోసం ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. బాధితులను ఆదుకోవడంలో లేదా క్షేత్రస్థాయిలో నివేదికలు రూపొందించడంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుంది." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వరదల సమయంలో కొందరు అధికారులు బాగా పనిచేశారని చెబుతూ వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

## తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**బంగారుపాలెం,అక్టోబర్ 31(సిద్దిపేట పవర్):**



చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం మండలం తుంభ కుప్పం పిహెచ్సి సెంటర్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు సిబ్బంది పనితీరుపై రోగులను విచారించి సంతృప్తి చెందారు. రోగులకు మందుల కొరత లేకుండా చూడాలని డాక్టర్ లోహిత్ కు తెలియపరిచారు. రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలియపరిచారు. అన్ని రికార్డ్స్ ను హాజరు పట్టికలను అన్నింటిని తనిఖీ చేశారు. ఎమ్మెల్ హెచ్ పి, సి హెచ్ వో లు క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫ్రిడ్జ్, చిన్నపిల్లలకు ఉష్ణోగ్రత పెంచుటకు వాడే (వామర్) మిషన్, లేబర్ టేబుల్, మందులు ఉంచేందుకు ర్యాకర్ కలెక్టర్ నిధులనుంచి వెంటనే విడుదల చేస్తామని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, వైద్యాధికారి కె ఎస్ లోహిత్, డాక్టర్ సెల్వరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల ఫండింగ్ గుట్టురట్టు..

- ఆపరేషన్ కగార్‌తో లొంగుబాట పడుతున్న మావోయిస్టులు
- వందల కోట్ల పార్టీ ఫండ్‌ను బంగారంగా మార్చినట్లు అనుమానం
- మావోయిస్టుల వద్ద రూ.400 కోట్లు, 400 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా
- డొల్ల కంపెనీలు, బినామీ ఖాతాలతో నిధుల మళ్లింపు గుట్టురట్టు
- లొంగిపోయిన మావోల ద్వారా డబ్బు ఆచూకీపై నిఘా వర్గాల ఆరా
- ప్రాణభయంతోనే లొంగుబాటు.. ఆర్థిక ఇబ్బందులతో కాదంటున్న పోలీసులు

**హైదరాబాద్, సిద్దిపేట పవర్**


భద్రతా బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' దెబ్బకు మావోయిస్టు పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అగ్రనేతల నుంచి సాధారణ దళ సభ్యుల వరకు పెద్ద సంఖ్యలో లొంగుబాట పడుతుండటంతో.. వారి భారీ ఆర్థిక సామ్రాజ్యం గుట్టు మెల్లగా వీడుతోంది. మావోయిస్టులు వివిధ మార్గాల్లో వసూలు చేసిన వందల కోట్ల రూపాయల నగదును బంగారంగా మార్చేశారని, భారీగా బంగారు నిల్వలు దాచిపెట్టారని నిఘా వర్గాలు బలంగా అనుమానిస్తున్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఏపీ సహా పలు రాష్ట్రాల్లోని కాంట్రాక్టర్లు, వ్యాపారుల నుంచి సేకరించిన నిధులను మావోయిస్టులు రెండు మార్గాల్లో మళ్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పార్టీ సానుభూతిపరులు, వారి కుటుంబసభ్యుల పేర్లతో డొల్ల కంపెనీలు, బ్యాంకు ఖాతాలు తెరిచి కోట్లాది రూపాయలను అందులోకి మళ్లిస్తున్నారు. మిగిలిన భారీ మొత్తాన్ని, ముఖ్యంగా కొవిడ్ సమయంలో, బంగారంగా మార్చి అడవుల్లోని డంపుల్లో లేదా సురక్షిత ప్రాంతాల్లో దాచిపెట్టినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం మావోయిస్టుల వద్ద సుమారు రూ.400 కోట్ల నిధులు, 400 కిలోల బంగారం నిల్వలు ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల వెలుగు చూసిన కొన్ని ఘటనలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఝార్ఖండ్‌కు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎల్ఎఫ్ఐ) నేత దినేశ్ గోపే, తన భార్య బంధువుల పేరిట డొల్ల కంపెనీలు సృష్టించి రూ.20 కోట్లకు పైగా మళ్లించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గుర్తించింది. అలాగే, గతంలో ఓ మావోయిస్టు నేత తన బంధువు వైద్య కళాశాల ఫీజు కోసం ఏకంగా రూ.1.13 కోట్లను బ్యాంకు ఖాతాల ద్వారా బదిలీ చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. అయితే, మావోయిస్టులు లొంగిపోవడానికి ఆర్థిక ఇబ్బందులు కారణం కాదని పోలీసు వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. వారి వద్ద ఉన్న నిధులతో మరో ఐదారేళ్లు పార్టీని నడపగలరని, కానీ భద్రతా బలగాల ఆపరేషన్లతో ప్రాణ భయం పెరిగిపోవడంతోనే లొంగుబాటు బాట పడుతున్నారని విశ్లేషిస్తున్నాయి. లొంగిపోయే ముందు తమ వద్ద ఉన్న డబ్బు, ఆయుధాల లెక్కలను పార్టీకి అప్పగించి వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం లొంగిపోయిన మావోయిస్టులను కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాల అధికారులు విచారిస్తూ.. దాచిపెట్టిన డబ్బు, బంగారం డంపుల ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారు.



# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

- క్రికెట్ మైదానం నుంచి కేబినెట్ వరకూ ప్రయాణం
- హాజరైన ముఖ్యమంత్రి, మంత్రులు
- కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ బీజేపీ ఆరోపణ
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదు .. కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలన

**హైదరాబాద్, సిద్దిపేట పవర్**



ప్రముఖ మాజీ క్రికెటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజారుద్దీన్ గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ వేడుకలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ ప్రాంగణం సందడి వాతావరణంలో నిండిపోయింది. ప్రమాణ స్వీకారానికి అజారుద్దీన్ కుటుంబ సభ్యులు, అభిమానులు కూడా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అజారుద్దీన్‌ను అభినందిస్తూ, "క్రీడల్లోనూ, ప్రజా జీవితంలోనూ ఆయనకు ఉన్న క్రమశిక్షణ, నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి తోడ్పడుతుంది" అని అన్నారు.

**క్రికెట్ నుంచి రాజకీయాల వరకు అజారుద్దీన్ ప్రయాణం**

1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో జన్మించిన అజారుద్దీన్, అబిడ్స్‌లోని *ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేశారు. అనంతరం **నిజాం కాలేజీలో బీకాం* పట్టా పొందారు. చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి కలిగిన ఆయనకు మేనమామ *జైనులాబుద్దీన్* స్ఫూర్తిగా నిలిచారు. 1984లో భారత క్రికెట్ జట్టుతో తన అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించిన అజారుద్దీన్, తొలి మూడు టెస్టుల్లో వరుస సెంచరీలు కొట్టి ప్రపంచ క్రికెట్ రంగాన్ని సంచలనం కలిగించారు. ఆ తర్వాత 16 ఏళ్ల పాటు భారత జట్టుకు సేవలందించారు. *99 టెస్టులు, 334 వన్డేలు* ఆడిన ఆయన భారత జట్టుకు *1989లో కెప్టెన్‌గా* బాధ్యతలు చేపట్టారు. ఆయన నాయకత్వంలో భారత జట్టు పలు చారిత్రాత్మక విజయాలు సాధించింది.

**రాజకీయాల్లో అజారుద్దీన్ అడుగులు**

రిటైర్మెంట్ తర్వాత ప్రజా సేవల దిశగా అడుగులు వేసిన అజారుద్దీన్, 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే సంవత్సరం ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎంపీగా గెలుపొందారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఆయనకు విశ్వాసం చూపుతూ పలు ముఖ్య బాధ్యతలు అప్పగించింది. 2018లో ఆయనను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఆ తర్వాత తెలంగాణలో పార్టీ కార్యక్రమాలు, ప్రచారాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఇప్పుడు ఆయన తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో చోటు దక్కించుకోవడం కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపింది. క్రీడా రంగంలో ఉన్న అనుభవం, శ్రమ, క్రమశిక్షణతో ఆయన ప్రభుత్వంలోనూ సత్తా చాటుతారని పార్టీ నేతలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతూ – "హైదరాబాద్ నుంచి అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తెలంగాణ కాంగ్రెస్‌కి ప్రతిష్టాత్మకమైన అడుగు. ఆయన ప్రవేశం పార్టీకి కొత్త ఉత్సాహం తీసుకొస్తుంది" అన్నారు.

**అది రాజకీయ వర్గాల్లో గట్టిగా చర్చకు వచ్చిన అంశం.**

అధికారికంగా కాంగ్రెస్ పార్టీ అజారుద్దీన్‌కు మంత్రిపదవి ఇవ్వడాన్ని *క్రీడా రంగంలో ఆయన చేసిన విశేష సేవలు, పార్టీ పట్ల ఆయన నిబద్ధత* కారణంగా చేసిన నియామకంగా చెబుతోంది. అయితే, రాజకీయ విశ్లేషకులు మాత్రం దీనిని కొంచెం విభిన్న కోణంలో చూస్తున్నారు. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, నాంపల్లి, మలక్‌పేట్, చాంద్రాయణగుట్ట వంటి నియోజకవర్గాల్లో *ముస్లిం ఓటర్ల సంఖ్య గణనీయంగా* ఉంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనార్టీ ఓటర్ల ప్రభావం ఎన్నికల్లో కీలకం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం *మైనార్టీ వర్గాల ఆకర్షణ కోసం, వారిలో విశ్వాసం పెంచేందుకు* అజారుద్దీన్‌ను కేబినెట్‌లో చేర్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అదే సమయంలో పార్టీ వర్గాలు మాత్రం ఈ వ్యాఖ్యానాలను ఖండిస్తూ, "అజారుద్దీన్ కేవలం ముస్లిం నాయకుడే కాదు, జాతీయ స్థాయిలో పేరుగాంచిన క్రికెటర్. ఆయనకు సమాజంలోని అన్ని వర్గాల్లో అభిమానులు ఉన్నారు. ఆయన ప్రవేశం తెలంగాణ ప్రభుత్వానికి గౌరవం తెస్తుంది" అని వివరిస్తున్నాయి.

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఏం చెబుతోంది?**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగానే దేశవ్యాప్తంగా లేదా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుంది. ఈ సమయంలో కొత్త పథకాలు ప్రకటించడం, నూతన నియామకాలు లేదా ప్రమోషన్లు ఇవ్వడం, అధికారికంగా ప్రభుత్వ పక్షాన రాజకీయ లాభం కలిగించే కార్యక్రమాలు చేయడం నిషేధిత చర్యలుగా పరిగణించబడతాయి. అందుకే అజారుద్దీన్ ప్రమాణ స్వీకారంపై వివాదం నెలకొన్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో అజారుద్దీన్‌ను మంత్రిగా ప్రమాణం చేయించడం పట్ల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది.

**బీజేపీ వర్గాల వాదన ఏమిటి?**

రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే ప్రకటించబడింది కాబట్టి, ఏ ప్రభుత్వ కార్యకలాపమూ కోడ్ ఉల్లంఘనకు దారి తీసేలా ఉండకూడదు. కొత్త మంత్రిని నియమించడం అనేది ప్రజల్లో రాజకీయ సందేశం ఇస్తుందని, ఇది ఎన్నికల సమయానికి అనుచితమని వారు అంటున్నారు. మైనార్టీ వర్గాల ఓటు బ్యాంక్‌ను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లాభం కోసం ఈ నిర్ణయం తీసుకుందనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్ వాదన**

అయితే కాంగ్రెస్ వర్గాలు మాత్రం దీన్ని పూర్తిగా చట్టబద్ధమైన చర్యగా సమర్థిస్తున్నాయి.వారి వాదన ప్రకారం ఇది సాధారణ పరిపాలనా ప్రక్రియ మాత్రమే, ఎలాంటి కొత్త పథకం ప్రకటించలేదు. రాష్ట్రానికి ఇప్పటికే ఉన్న ఖాళీ మంత్రిపదవిని భర్తీ చేయడమేనని అంటున్నారు.

**ఈసీ అభిప్రాయం ఏంటి?**

ఇలాంటి సందర్భాల్లో చివరి నిర్ణయం ఎన్నికల సంఘానిదే. సాధారణంగా కోడ్ సమయంలో మంత్రివర్గ విస్తరణకు ముందుగా **ఎన్నికల సంఘం అనుమతి తీసుకోవడం ఆచారంగా ఉంటుంది. అజారుద్దీన్ ప్రమాణ స్వీకారానికి ముందు అటువంటి అనుమతి తీసుకున్నారా లేదా అన్నది ఇంకా స్పష్టత రాలేదు. బీజేపీ అభ్యంతరం ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన, రాజకీయ ప్రయోజనం కోసం తీసుకున్న నిర్ణయం. ఇది చట్టబద్ధమైన పరిపాలనా నిర్ణయం, కోడ్ ఉల్లంఘన కాదు అని కాంగ్రెస్ అంటున్నది.

# నిర్లక్ష్యం వహిస్తే అంతే సంగతి..!

- వరంగల్ చెరువుల కబ్జాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- శాఖల సమన్వయ లోపంపై సీఎం ఆవేదన
- ఇళ్లను కోల్పోయిన వారికి తక్షణ సహాయం
- స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయాలన్న ఆదేశాలు

**హైదరాబాద్, సిద్దిపేట పవర్**

వరంగల్ నగరంలో చెరువులు, నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి, వరద ముంపు పరిస్థితులు, చెరువుల పరిరక్షణ, స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నాళాలు, చెరువులపై అక్రమ కబ్జాలు చేస్తున్న వారెవరైనా వదలరాదని సీఎం హెచ్చరించారు. "ఎంతటి పెద్దవాళ్లు అయినా కబ్జా చేస్తే వదిలిపెట్టం. ఒక్కరిని కాపాడేందుకు వందలమందిని నష్టపెట్టే పరిస్థితి రావొద్దు," అని కఠినంగా హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సిద్ధంగా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చెరువుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో వివరాలు స్పష్టంగా రికార్డ్ చేయాలని సీఎం ఆదేశించారు. "ఎక్కడి నుంచి నీరు వస్తోంది, ఎక్కడికి వెళ్తోంది అనే లెక్కలు పక్కాగా ఉండాలి. ఈ విషయంలో నిర్లక్ష్యం సహించం," అని అధికారులను హెచ్చరించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే వరద ముంపు తీవ్రతకు కారణమని ఆయన వ్యాఖ్యానించారు. వరదల కారణంగా ఇళ్లను కోల్పోయిన వారికి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, అర్హుల జాబితా సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ముంపు పరిస్థితులు రాకుండా శాశ్వత ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. "వాతావరణ మార్పుల కారణంగా క్లౌడ్ బస్ట్‌లు తరచుగా వస్తున్నాయి. ఇది కొత్త విషయం కాదు. దీనికి శాశ్వత పరిష్కారం ఉండేలా ప్రణాళికలు రూపొందించండి," అని సీఎం పేర్కొన్నారు.ఇసుక మేటలు ఏర్పడిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు ప్రారంభించాలని సూచించారు. "ఈ పనులు రైతులకు ఉపాధి కూడా ఇస్తాయి, భూమికి ఉపయోగకరంగా ఉంటాయి," అని తెలిపారు. వరంగల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. "ఎక్కడా పనులు ఆగకూడదు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచే అదనపు నిధులు ఇస్తాం," అని హామీ ఇచ్చారు. స్మార్ట్ సిటీకి సంబంధించిన ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖల మధ్య సమన్వయం కోసం క్షేత్రస్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. "అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా ఫీల్డ్‌లో ఉండాలి. కలెక్టర్లు స్వయంగా ఫీల్డ్ విజిట్ చేసి పరిస్థితులు సమీక్షించాలి," అని కఠినంగా చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ముంపు నష్టాలు ఎక్కువయ్యాయని సీఎం స్పష్టం చేశారు. "ఇకపై అలాంటి పరిస్థితి తలెత్తకూడదు. అధికారులు సమయానికి స్పందించకపోతే కఠిన చర్యలు తప్పవు, మేం సీరియస్ గా తీసుకుంటాం, ట్రాన్స్ఫర్ చేస్తారు అనుకుంటుండొచ్చు.. అలా కాకుండా ఎలా చేయాలో తెలుసు.." అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.



## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (సిద్దిపేటపవర్ ):**

దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయాలను మరవకుండా తాము కొన సాగిస్తామని పిసిసి వైస్ ప్రెసిడెంట్ డా.కోట నీలిమ అన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం బన్సీలాల్ పేట శ్రీనివాస హోటల్ వద్ద నిర్వహించారు. అక్కడున్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి. లక్ష్మణరావు, డి. శ్రీనివాస్, పాండుగౌడ్ వేద ప్రకాష్, డాక్టర్ శివలాల్, హరి, ఎంఎం రాజు, మల్లం రమేష్, CP శంకర్ శ్రీధర్ మల్లేష్ హరి ఎంపీ సునీల్ పాల్గొన్నారు

## పుట్టిన ప్రతి మనిషికి మరణం తప్పదు

- **స్మశాన వాటికల్లో కనీస సౌకర్యాలు అవసరం**


**సికింద్రాబాద్, అక్టోబర్ 31 (సిద్దిపేట పవర్ ):**

పుట్టిన ప్రతి మనిషికి మరణం తప్పదని, మరణించిన మనిషికి మరణించిన మనిషికి సాంప్రదాయ బద్దంగా అంతిమ వీడ్కోలు పలికే ప్రదేశమే స్మశానవాటిక (గ్రేవ్ యార్డ్) అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బన్సీలాల్ పేట లోని బోయగూడ లో గల క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ లో నవంబర్ 2 వ తేదీన నిర్వహించే ఆల్ సోల్స్ డే ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన తమ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, బంధువుల అంత్యక్రియల కోసం స్మశాన వాటికలకు వచ్చే వారు ఎలాంటి అసౌకర్యానికి, ఇబ్బందులకు గురికాకుండా సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మతాలకు చెందిన గ్రేవ్ యార్డ్ లలో కనీస సౌకర్యాలు, వసతులను కల్పిస్తూ అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంతిమ వీడ్కోలు పలికేందుకు వచ్చే వారు సైతం ఎలాంటి ఇబ్బందులకు గురికావద్దనేది తన ఆలోచన గా చెప్పారు. బోయగూడ గ్రేవ్ యార్డ్ అభివృద్ధి కోసం తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి కోటి రూపాయలు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నిధులతో కాంపౌండ్ వాల్, VDCC రోడ్డు నిర్మాణం, లైట్ ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. నవంబర్ 2 న ఆల్ సోల్స్ డే సందర్భంగా బోయగూడ గ్రేవ్ యార్డ్ లో అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రార్ధనల నిమిత్తం వచ్చే వారికి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వాటర్ బాటిల్స్, బిస్కెట్స్, ఫ్రూట్ జ్యూస్ లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ముందుగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. పాస్టర్ లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, పాదర్ లు ఆరోగ్యం జయరాజ్, గ్రేవ్ యార్డ్ ప్రతినిధులు జయరాజ్, జ్యుట్ పాల్, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, శ్రీకాంత్ రెడ్డి, రమణ, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు శామ్యూల్, ప్రశాంత్, విజయ్ ఉన్నారు.



## మా ఇంటి మహాలక్ష్మికి కార్తీక శ్రీమంతం కానుక...

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 31 ప్రతినిధి**



(నియోజకవర్గంలో 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలకు టీమ్ కార్తిక ఫౌండేషన్ ద్వారా చీర సార్లతో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ) "మా ఇంటి మహాలక్ష్మి" కార్తీక అక్క శ్రీమంతం కానుక కార్యక్రమంలో భాగంగా టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన వరద అర్చన గర్భిణి స్త్రీకి చీర సార్లతో న్యూట్రిషన్ కిట్ అందజేయడం జరిగింది.గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుళ్ళ పుష్ప బాగులు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీ ఆర్ యస్ గెలుపు ఖాయం





- **బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్**
- **మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ఆదేశాల మేరకు**
- **గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి**
- **ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఉప ఎన్నికలలో టి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతు తెలుపుతూ ఎర్రగడ్డ డివిజన్లోని రాజీవ్ నగర్ ఎనబై ఎనిమిదవ బూత్ లో కారు గుర్తుకు ఓటు వేయాలని మాగంటి సునీతమ్మని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఉమ్మడిమెదక్‌జిల్లాఎమ్మెల్సీవంటేర్‌యాదవరెడ్డి ములుగు జెడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్ గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొమ్ము నవీన్ కుమార్ ఎర్రవల్లి మాజీ సర్పంచ్ భాగ్య బాల్ రాజ్ వర్గల్ యంపీపీ రమేష్ గౌడ్ సీనియర్ మహిళా నాయకులు మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి అనిత నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి జి.బాబు మరకంటి కనకయ్య చందు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## నూతన వధువులను ఆశీర్వదించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 31 ప్రతినిధి**



శుభకార్యాలకు కుటుంబ సమేతంగా హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ మేనల్లుడు శివకుమార్ సంధ్య ల కులాంతర వివాహానికి చైర్మన్ వెంకటయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .వివాహ శుభ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ లో వివాహం జరుపుకున్నటువంటి పబ్బోజు సంపూర్ణబుచ్చి రాములు పుత్రుడు సాయికృష్ణఅంజలి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సిద్దిపేట జిల్లాలోని మిలాన్ గార్డెన్స్ లో వివాహం జరుపుకున్నటువంటి ఎర్రం సుజాత నరేందర్ ల పుత్రిక ఉదయశ్రీ విశాంత్ వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## హరీష్ రావు కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక బీ ఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 31 ప్రతినిధి**


మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించిన విషయాన్ని తెలుసుకొని మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించిన మాజీ ఆత్మ కమిటీ చేర్మేన్ భాస్కర్ చారి, బీ ఆర్ఎస్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, సంఘం ప్రభాకర్, దండు రాజు, తదితరులు పాల్గొన్నారు



# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- **జగదేవపూర్ స్థానిక ఎస్సై జె.కృష్ణారెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఎక్తదివాస్ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, జగదేవపూర్ లోని గొల్లపల్లి చౌరస్తా నుంచి క్రికెట్ స్టేడియం వరకు 2కే రన్ కార్యక్రమాన్ని ఎస్సై జె. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణారెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మాత్రమే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుంది. ప్రస్తుత కాలంలో మానసిక ఒత్తిళ్లు, పనిభారం, జీవనశైలి మార్పులు వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. కాబట్టి ప్రతీ ఒక్కరు వ్యాయామాన్ని దిన చర్యలో భాగంగా చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా అనారోగ్యం వచ్చిన తర్వాత చింతించడం కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. ప్రతి రోజు వాకింగ్, రన్నింగ్ సైక్లింగ్ వంటి శారీరక కదలికలు అలవాటు చేసుకుంటే ఆరోగ్యం కాపాడుకోవచ్చు. జీవితం నిశ్చింతగా ఉంటుంది అని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు బుద్ధ నాగరాజు, శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. 2కే రన్‌లో విజేతలుగా నిలిచిన ముగ్గురు యువకులకు ఎస్సై కృష్ణారెడ్డి బహుమతులు అందజేసి సన్మానించారు.

## బెల్ట్ షాపులపై పోలీసులు ఆకస్మిక దాడి

- **12 లీటర్ల మద్యం సీజ్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 31 ప్రతినిధి**

దుబ్బాక పట్టణంలో శుక్రవారం ఎస్ఐ కీర్తిరాజు ఆధ్వర్యంలో పోలీసులు 4 బెల్ట్ షాపులు డబుల్ బెడ్ రూమ్ ల వద్ద 2, పోస్ట్ ఆఫీస్ కార్యాలయం సమీపంలో ఒకటి, పట్టణ కేంద్రంలో ఒక మొత్తం 4 బెల్ట్ షాప్ ల పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా విక్రయించడానికి నిల్వ ఉంచిన 12 లీటర్ల మద్యాన్ని పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన, విక్రయించిన , బెల్ట్ షాప్ నిర్వహించిన ఉపేక్షించేదే లేదని హెచ్చరించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేయడానికి ఎల్లవేల కృషిచేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారం లో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దత్తు గా రహవత్ నగర్ డివిజన్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజల సమస్య లు పరిష్కారించే అభ్యర్థి కి అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్ధార్ ఖాన్ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌర్రె శ్రీనివాస్ శివా రెడ్డి గణేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావును పరామర్శించిన పెద్ద గుండవెల్లి బీ ఆర్ఎస్ నాయకులు

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 31 ప్రతినిధి**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దగుండవెల్లి బీ ఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని హరీష్ రావును పరామర్శించి తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి. ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు



## జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

- **జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం - ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం జూబ్లిహిల్స్ రహమత్ నగర్, అంజయ్య కాలనీలో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఏ ఎం సి చైర్మన్ నరేందర్ రెడ్డి,గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,సి సి ఐ పత్తి కొనుగోలు కమిటీ సభ్యుడు చిట్కుల శివారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని,జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఏ ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత కరెంటు సన్న బియ్యం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ప్రజలు ఉన్నారని, నవీన్ యాదవ్ ప్రజల మనిషిని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్, దప్పు గణేష్,స్థానిక నాయకులు,శివకుమార్, జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వచ్చేంతవరకు వంటలు బందు పెడతాం


- **రేపటినుండి మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె ప్రారంభం**

**చేర్యాల, అక్టోబర్ 31 (సిద్దిపేట పవర్)**

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలను వచ్చే వరకు మధ్యాహ్న భోజనాన్ని బందు పెడుతున్నామని రేపటి నుండే సమ్మెను ప్రారంభిస్తున్నామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ తెలిపారు. శుక్రవారం రోజున చేర్యాల మండలంలోని ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సిబ్బందికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ 9 నెలల కాలం నుండి ఎగ్గు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఐదు నెలల నుండి ఐదు నెలల నుండి కూరగాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అలాగే తొమ్మిది నెలల నుండి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ₹1000 ఐదు నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 2000 వేతనం పెండింగ్ లో ఉన్నాయని ఒకవైపు పెట్టినటువంటి పెట్టుబడి రాక మరోవైపు వేతనాలు రాక మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండకింది అరుణ్, దండేబోయిన భాస్కర్, తుప్పతి రాజు, మధ్యాహ్న భోజన కార్మికులు ఓరుగలు వేంకటవ్వ,



తాడురి సౌభాగ్యలక్ష్మీ, చిర్ల రజిత, ముచ్చెల్లి కృష్ణవేణి, పోలోజు పద్మ, గుడ్ల పద్మ, తరిగొప్పుల స్వప్న,చింతకింది కనకవ్వ, మంజ నర్సమ్మ, ఉత్కం పద్మ, తదితరులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయ వృత్తి కి విరమణ లేదు

- **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల, అక్టోబర్ 31 (సిద్దిపేట పవర్)**

చేర్యాల పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి మాతృమూర్తి ఉమారాణి పదవీ విరమణ కడవేరుగులో జరిగిన సందర్భంగా ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ అన్ని ఉద్యోగాలకు పదవీ విరమణ ఉంటుంది, కానీ ఉపాధ్యాయ వృత్తికి పదవీ విరమణ ఉండదు అని తెలిపారు, అదే విధంగా ఉమారాణి దాదాపుగా 42 సంవత్సరాలుగా ఉపాధ్యాయినిరాలుగా సేవలు అందించడం మామూలు విషయం కాదు అని పల్లా కొనియాడారు..అదే విధంగా పాఠశాల అభివృద్ధి కొరకు తన సొంత డబ్బు సుమారు 7 లక్షల వరకు ఖర్చు పెట్టారు అని అందరూ ఉపాధ్యాయులు ఉమారాణి వలె నిబద్ధత తో ఉండలేరు అని తెలిపారు.. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, మంగోల్ చంటి, జింకల పర్వతాలు యాదవ్, శివగారి అంజయ్య, పచ్చిమడ్ల మానస,గదరాజు యాదగిరి, పచ్చిమడ్ల సిద్ధి రాములు,అనిల్, ఒగ్గు శ్రీశైలం, ఎర్రోళ్ల యాదగిరి, బంగారిగల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు..



# నేషనల్ హైవే పరిధిలో రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చే పనులు

**సిద్దిపేట పవర్ సిద్దిపేట అక్టోబర్ 31**

ప్రత్యేకంగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం (BJR Statue) వద్ద మరియు హైవే రహదారి పై ఉన్న గుంతలను పూడ్చి వేయడం జరిగింది. వర్షాకాలంలో వర్షపు నీటి కారణంగా రహదారులపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉండటంతో, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా ఈ మరమ్మత్తు పనులు చేపట్టబడ్డాయి. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ కోన్స్ మరియు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, వాహన రాకపోకలను సురక్షితంగా కొనసాగించేందుకు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ పనులనుసిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ స్వయంగా పర్యవేక్షించి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఏసీపీ ట్రాఫిక్ సుమన్ కుమార్ గారు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి మరమ్మత్తు పనులు పట్టణవ్యాప్తంగా కొనసాగుతాయని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.





# తన్నీరు సత్యనారాయణ రావు కు ఘన నివాళులు

- **సిపిఎం జిల్లా బృందం**

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 31 ప్రతినిధి**


మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించగా హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో వారి తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు చిత్ర పటానికి నివాళులు అర్పించి హరీశ్ రావును పరామర్శించిన సిపిఎం జిల్లా బృందం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి . కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్,సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డూబర్ల భాస్కర్, దాసరి ప్రశాంత్, మద్దూరి యాదగిరి తదితరులు ఘన నివాళులర్పించారు.

# అతి ఉత్తమమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి

- **జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి**

**చేర్యాల, అక్టోబర్ 31 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం కడవేర్గు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమారాణి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎంతో గౌరవాన్ని ఇచేది ఉపాధ్యాయ వృత్తి అని, అలాంటి వృత్తి చేపట్టిన వారికి పదవీ విరమణ ఉండదు అని తెలిపారు..అదే విధంగా ఉమారాణి దాదాపుగా 42 సంవత్సరాలుగా ఉపాధ్యాయినిరాలుగా సేవలు అందించింది అని, ఎంతో మంది పిల్లల భవిష్యత్తు ను అభివృద్ధి పథంలో నడిపించింది అని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.. అనంతరం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి ఉమారాణి కి సన్మానం చేశారు..కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



## స్కందగిరిలో స్వర్ణరథాన్ని ఆవిష్కరించిన కంచి పీఠాధిపతి

**సికింద్రాబాద్, అక్టోబర్ 31 ( సిద్దిపేట పవర్ ) :**

పద్మారావు నగర్ లోని శ్రీ స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో భక్తుల విరాళాలతో రూపొందించిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి స్వర్ణ రథాన్ని శుక్రవారం రాత్రి కంచి కామకోటి పీఠాధిపతి శంకరా చార్య శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ప్రారంభించారు. వేద పండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. స్వర్ణ రథాన్ని ప్రధాన ఆలయంలోని శ్రీ సుబ్రమణ్య స్వామి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కేంద్ర మంత్రి జి .కిషన్ రెడ్డి, స్కందగిరి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఎల్.వి సుబ్రహ్మణ్యం, మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్



రాజమణి, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు తోపాటు పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.




# రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిన ఆదర్శ పాఠశాల

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 31 ప్రతినిధి**

ఈరోజు రాష్ట్రపతి నిలయం హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి (నేషనల్ యూనిటీ డే) సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో తెలంగాణా ఆదర్శ పాఠశాల లచ్చపేట విద్యార్థులు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 పాఠశాలలు, కళాశాలలు పాల్గొన్న ఈ పోటీలో ఫైనల్ విభాగానికి చేరుకొని మూడవ స్థానం పొందిన ఏకైక ప్రభుత్వ పాఠశాల తెలంగాణ ఆదర్శ పాఠశాల లచ్చపేట. పోటీల అనంతరం మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ, రాష్ట్రపతి నిలయం అధికారి డాక్టర్. రజిని ప్రియ తృతీయ స్థానంలో నిలిచిన పదవ తరగతి విద్యార్థులు వర్షిత,శివ్య, స్ఫూర్తి, నానేష్, అశ్వంత్ లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ రాదారి నాగరాజు, బహుమతి పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ బుచ్చిబాబు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.


# దుబ్బాక యువకులతో పోలీస్ శాఖ 2కె రన్

- **దుబ్బాక ఎస్సై కీర్తి రాజ్**
- **రన్ ఆరోగ్యానికి ఎంతో మేలు**
- **యువత ప్రతి రోజు రన్ చేయాలి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 31 ప్రతినిధి**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దుబ్బాక పట్టణంలో శుక్రవారం యువకులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ పాఠశాల నుండి దుబ్బాక చత్రపతి శివాజీ చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్సై కీర్తి రాజ్, ఏఎస్ఐ సముదాని, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# చరిత్ర పుటల్లోకి ఎక్కబోతున్న నవంబర్ 1

- **MEF జిల్లా ఉపాధ్యక్షులు కర్రోళ్ల విజయ్ కుమార్**

**చేర్యాల, అక్టోబర్ 31 (సిద్దిపేట పవర్)**

దళిత ఆత్మ గౌరవ రక్షణ కోసం, సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ సీజే గవాయి పై దాడి నీ ఖండిస్తూ హైదరాబాద్ లో జరగబోతున్న ఈ నిరసన కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలి అని MEF జిల్లా ఉపాధ్యక్షులు కర్రోళ్ల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆత్మ గౌరవాన్ని అవమానపరిచే ఈ ఘోర చర్యను తీవ్రంగా ఖండిద్దాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా దేశానికి న్యాయం చేస్తున్న దళిత మేధావిపై జరిగిన ఈ దాడి కేవలం వ్యక్తిపై కాదు ఇది మొత్తం దళిత సమాజంపై దాడి. అందరం కలసి హైదరాబాద్లో జరగబోయే నిరసన ర్యాలీని ఘనవిజయవంతం చేద్దాం. మన స్వాభిమానం కోసం, మన న్యాయం కోసం, మన గౌరవం కోసం ఒక్క దళితుడు కూడా వెనుకడుగు వేయకూడదు అని విజయ్ కుమార్ తెలిపారు.



# కొత్త గుడిలో భక్తులకు దర్శనమిచ్చిన వెంకన్న స్వామి

- ***శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పున:ప్రారంభించిన పీఠాధిపతులు**
- **పలువురు మంత్రులు, ఉన్నతాధికారుల రాక**

**సికింద్రాబాద్, అక్టోబర్ 31 ( సిద్దిపేట పవర్ ) :**

సీతాఫల్మండి డివిజన్ శ్రీనివాస్ నగర్ లో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం జీర్ణోద్ధరణ పూర్వక మహా సంప్రోక్షణ, అష్ట బంధన మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించి, ఆలయాన్ని పున ప్రారంభించారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్య శ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి తోపాటు పుష్పగిరి, విజయవాడ సంస్థానం మొత్తం ముగ్గురు పీఠాధిపతులు మహా కుంభాభిషేకంలో పాల్గొన్నారు. ఆగమ శాస్త్ర ప్రకారం వేద మంత్రోశ్చరణాల మధ్య వేంకటేశ్వర స్వామి తో పాటు ఇతర ఉప ఆలయాల్లో స్వాముల వార్లను ప్రతిష్టించారు. సాయంత్రం ఆలయంలో స్వామి వారి శాంతి కళ్యాణాన్ని వేదపండితులు నిర్వహించారు. రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్ ఇంద్రకరణ్ రెడ్డి, ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు, ఈసందర్భంగా వేలాది మంది భక్తులు పున:ప్రారంభించబడిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామి వార్లను దర్శించుకున్నారు. భక్తులకు స్వామి వారి అన్న ప్రసాదాన్ని అందచేశారు. ఆలయ ఈవో కొడకండ్ల రాజేశ కమార్, చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ తమ్మన వేణుగోపాలరావు , కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

